## నూతన ప్రధానోపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపిన ఏపీటీఎఫ్ నాయకులు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 1**

సి యస్ పురం మండలం లోని 6 హై స్కూల్స్ లో ప్రమోషన్ పై ప్రధానోపాధ్యాయులుగా చేరిన వారినందరినీ ఏపీటీఎఫ్ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. సి ఎస్ పురం మండలం లోనీ అంబవరం హై స్కూల్ లో షేక్ షరీఫ్, డి జి పేట లో పటాన్ మహమ్మద్ రసూల్, అరివేముల లో ఒంగోలు వెంకటేశ్వర్లు, శీలం వారి పల్లి లో బోడా ప్రసాద్, నల్లమడుగుల లో యస్ చౌడేశ్వరమ్మ, పెద రాజు పాలెం లో కేశినేని వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయులుగా ఈ రోజు ఉదయం విధుల్లో చేరారు. అందరు ప్రధానోపాధ్యాయులకు ఏపీటీఎఫ్ నాయకులు షేక్ నాయబ్ రసూల్, జె ఎస్ ఆనంద్ బాబు, కె చెన్నయ్య, కె రామ సుబ్బారావు, పీ మాలకొండయ్య, బి చిన్న నారాయణ, యన్ గంగాధర్, రంగ నాయకులు, యోగి రాములు తదితరులు పాల్గొన్నారు.



పెన్ పవర్
ప్రకాశం

# పారదర్శకంగా రేషన్ పంపిణీ

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

### రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని పునః ప్రారంభించిన మంత్రి

### పాల్గొన్న నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 01**

రేషన్ పంపిణీలో పేదలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పారదర్శకంగా, ఎలాంటి విమర్శలకు తావు లేకుండా రేషన్ అందించడమే రాష్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం కొండపి నియోజకవర్గం, టంగుటూరు మండలం, తూర్పు నాయుడుపాలెం లో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న లతో కలసి రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని పునః ప్రారంభించి, రేషన్ ను ప్రజలకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఎండియు వ్యవస్థను తీసుకువచ్చి ఎండియు వాహనాలు ఇంటికి పోకుండా వీధిలో ఒక చోట ఉంచి రేషన్ ఇవ్వడం జరిగేదని, వాహనం ఎప్పుడొస్తుందో తెలియక కార్డుదారులు ఇబ్బంది పడేవారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ షాపులను పునః ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతీ నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంటాయన్నారు. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు రేషన్ డిపోలో నిత్యావసర సరుకుల తీసుకోవచ్చున్నారు. ప్రస్తుతం బియ్యం, పంచదార ఇస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు తమకు అనుకూలమైన సమయానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా రేషన్ తీసుకోవచ్చు అని 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు డీలర్ల ద్వారా ఇంటి వద్దనే రేషన్ సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. భవిషత్తులో రేషన్ షాపులను సూపర్ మార్కెట్ లగా మార్చి నాణ్యమైన నిత్యావసర సరుకులను పంపిణీ జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక కోటి 46 లక్షల రేషన్ కార్డులు ఉండగా, ప్రకాశం జిల్లాలో 6 లక్షల 61 వేల 206 కార్డులు ఉన్నాయన్నారు. కొండపి నియోజక వర్గంలో 92, 257 కార్డులు కలవని, ఈ గ్రామంలో 617 రేషన్ కార్డు దారులు ఉన్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం













ప్రజల కోసం బయట నుండి కేజీ 45.50 రూపాయలకు బియ్యం ను కొనుగోలు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా ఇవ్వడం జరుగుచున్నదన్నారు. అలాగే పంచాదారు కేజీ 49.50 లకు కొనుగోలు చేసి ఏఏ వై కార్డు దారులకు కేజీ 13 .50 రూపాయలకు, పి హెచ్ హెచ్ కార్డు వారికి అర్ధ కేజీ 17 రూపాయలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లను నెరవేరుస్తూ ముందుకు పోతున్నట్లు మంత్రి తెలిపారు. హామీల్లో భాగంగా పింఛన్ ను పెంచి ప్రతి నెలా ఒకటవ తేదీనే అందచేయడం జరుగుచున్నదన్నారు. దీపం పథకం కింద ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. అలాగే త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ కేంద్ర ప్రభుత్వ ఇచ్చే మొత్తంతో కలిపి 20 వేల రూపాయలు, విద్యార్థులు కుటుంబంలో ఎంతమంది పిల్లలు వుంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయబోతున్నట్లు మంత్రి తెలిపారు. అరత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయబోతున్నట్లు మంత్రి తెలిపారు. ఎస్.సి, బిసి లబ్ధిదారులకు మూడు లక్షల రూపాయలు, ఎస్.టి లబ్ధిదారులకు మూడు లక్షల 25 వేలు, ఓసి లకు రెండు లక్షల 50 వేలు ఇంటి నిర్మాణానికి ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ నెలకు 4 వేలు ఇవ్వడం జరుగుచున్నదన్నారు. దివ్యాంగులకు 6 వేల నుండి 15 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు 10 వేలు ఇవ్వడం జరుగుచున్నదన్నారు. పొగాకు రైతులకు అన్యాయం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఈ ఒక్క సంవత్సరం లోనే తూర్పు నాయుడు పాలెం గ్రామంలో 14 కోట్ల రూపాయల తో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, రేషన్ కార్డుదారులకు ఏటువంటి అసౌకర్యం లేకుండా రేషన్ అందించాలనే ఉద్దేశంతో రేషన్ దుకాణాలు వద్దే రేషన్ అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందన్నారు. కార్డుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, జిల్లాలో 1392 రేషన్ దుకాణాల ద్వారా 6 లక్షల 61 వేల 206 కార్డుదారులు ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8.00 గంటల నుంచి మ.12 గం.వరకు,తిరిగి సా.4.00 నుంచి రా.8.00 గంటల వరకు తమకు దగ్గరలో ఉన్న రేషన్ షాపు నుంచి రేషన్ తీసుకోవచ్చున్నారు. అలాగే 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారులకు, దివ్యాంగులకు ప్రతినెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు మ.12 గంటల నుంచి సా.4 గం.వరకు సంబంధిత రేషన్ డీలర్ల ద్వారా కార్డుదారుల ఇంటి వద్దకే రేషన్ అందించబడుతుందన్నారు. రేషన్ పంపిణీలో ఇబ్బందులు ఏర్పడితే ప్రతి రేషన్ షాపు వద్ద క్యు ఆర్ కోడ్ వుంచడం జరిగిందని, దాని ద్వారా తమ అభిప్రాయాలను, ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఒంగోలు ఆర్ డి ఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా పౌరసరఫరాల అధికారి పద్మశ్రీ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవి, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తూర్పు నాయుడు పాలెం ఎస్.సి కాలనీ,ఓల్డ్ ఎస్ సి కాలనీలో 2 కోట్ల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్ల కు, సైడు కాలువలకు మంత్రి శంఖుస్థాపన చేసి మొక్కను నాటారు.

# ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యం

### : వృద్ధులు, దివ్యాంగులకు ఇళ్ల వద్దకే రేషన్ పంపిణీ

### :ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు పెన్ పవర్, జూన్ 1:**

కార్డుదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రేషన్ పంపిణీకి చర్యలు తీసుకున్నామని ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని నాంచారమ్మ కాలనీ, గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక వైపు గల నూతన రేషన్ డీలర్ షాపులను సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ తో కలసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు.సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రభుత్వం ద్వారా వచ్చే నిత్యవసర సరుకులను కార్డుదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు రేషన్ బియ్యం సక్రమంగా విమర్శలకు తావు లేకుండా అందించాలని రేషన్ డీలర్లకు తెలిపారు. ఇకపై లబ్ధిదారులు తమ నివాస ప్రాంతానికి దగ్గర్లో ఉన్న ఏ రేషన్ షాప్ నుంచైనా సరుకులు తీసుకోవచ్చు అని రైస్ కార్డు నమోదైన డీలర్ దగ్గరే తీసుకోవాలని నిబంధన ఏమీ లేదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. గత ప్రభుత్వంలో రేషన్ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక కార్డు దారులు పనులు మానుకొని ఇంటి వద్ద ఉండేవారని, కానీ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా
















చంద్రబాబునాయుడు కార్డుదారులు ఇబ్బంది లేకుండా ప్రతినెల 1వ తేదీ నుంచి 15వ తేదీ లోపు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిసే ఉంటాయని తెలిపారు. ఆ సమయంలో ఎప్పుడైనా రేషన్ తీసుకునేందుకు వీలు ఉంటుందని తెలిపారు.60 సంవత్సరముల పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు ప్రతినెల 5వ తేదీ లోపు రేషన్ సరుకులు ఇంటి వద్దకే డీలర్లు అందజేస్తారని తెలిపారు. ప్రజల కోసం ఆదివారాల్లో కూడా రేషన్ షాపులో నిత్యవసర సరుకులు ఇస్తారని తెలియజేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ని స్థానిక నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లావణ్య, డి.టి చెంచురామయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మాజీ టిడిపి పట్టణ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, పసుపులేటి రమణయ్య, అల్లం వెంకటేశ్వర్లు, వడ్లమూడి సురేష్, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ బెజవాడ ప్రసాద్, ముప్పవరపు వేణు, ముచ్చు వేణు, కాకుమాని మాల్యాద్రి, పులి నాగరాజు,రావూరి రామకోటయ్య, ఉన్నం కొండలరావు,వడ్డెళ్ళ రవిచంద్ర, మాదాల మాల్యాద్రి, నడిపినేని వెంకటరావు,కొత్తూరి వెంకట సుధాకర్, మురారి శెట్టి సుధీర్, తలమంచి బ్రహ్మయ్య, మహర్షి శీను, షేక్ మున్నా, సవిడిబోయిన వెంకటకృష్ణ, చక్కా కేశవ, చుండూరి శ్రీను, జియావుద్దీన్, రూబీ, అత్తంటి శివకృష్ణ, దారం విజయ్, సాయి చందు నాయుడు, అత్తంటి శ్రీలక్ష్మి, కల్లూరి శైలజ, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పొదిలిలో పండుగ వాతావరణంలో ప్రారంభమైన రేషన్ పంపిణీ కార్యక్రమం







**పొదిలి, పెన్ పవర్, జూన్ 1**

పొదిలిలో ఆదివారం నాడు రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణం లో ప్రారంభమైంది ఇప్పటివరకు రేషన్ వాహనాల ద్వారా ప్రజలకు నిత్యవసర వస్తువుల పంపిణీ జరిగింది అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ విధానాన్ని రద్దు చేసి తిరిగి పాత పద్ధతినే ప్రవేశపెట్టింది దీంతో పొదిలి పట్టణంతోపాటు మండలంలోని గ్రామాల్లో సైతం రేషన్ షాపుల పునః ప్రారంభం జరిగింది ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా రోజా రాణి



**పొదిలి, పెన్ పవర్, జూన్ 1**

స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కావూరి రోజా రాణి నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు ఇప్పటివరకు అదే పాఠశాలలో హిందీ పండిట్ గా విధులు నిర్వహిస్తున్న రోజా రాణి ప్రధానోపాధ్యాయురాలుగా అదనపు బాధ్యతలను చేపట్టారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది తోపాటు స్థానిక తెలుగు బాప్టిస్ట్ చర్చి కమిటీ సభ్యులు హెడ్మాస్టర్ రోజా రాణిని శాలువా, పూలదండతో సత్కరించి తమ అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే ముత్తుములకు వివాహాది శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

### నిండు నూరేళ్లు ఆదర్శ దంపతులుగా వర్ధిల్లాలి

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 1**

గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోకరెడ్డి , పుష్పలీల కళ్యాణం జరిగిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వివాహాది వేడుకలను పురస్కరించుకొని పలువురు టిడిపి నేతలు , అభిమానులు , శ్రేయోభిలాషులు, పార్టీలకు అతీతంగా పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు , భారీ పుష్పమాలలతో అశోకరెడ్డి దంపతులను సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ల ఆదర్శ దంపతులుగా , ఉంటూ మరెన్నో పెండ్లి రోజువేడుకలు జరుకోవాలని కోరుకున్నారు. పలువురు మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోల బాల వీరంజనేయస్వామి, పురపాలక శాఖ మంత్రి నారాయణ, దామచర్ల జనార్దన్ , కందుల నారాయణ రెడ్డి , ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి ,తదితరులు అంతర్జాలం ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.



# అల్లినగరం హై స్కూల్‌కు నూతన ప్రధానోపాధ్యాయురాలుగా మామిడి పద్మజ

### ఆదివారం ప్రధానోపాధ్యాయురాలుగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన పద్మజ






**కొమరోలు పెన్ పవర్ జూన్ 1**

కొమరోలు మండలం అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ నూతన ప్రధానోపాధ్యాయులుగా మామిడి పద్మజ ఆదివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు .అల్లినగరం హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న దాసరి గురుస్వామి మే 31వ తేదీన ఉద్యోగ విరమణ చేశారు .దీనితో అల్లినగరం హై స్కూల్లో ప్రధానోపాధ్యాయుని పోస్టుకు ఖాళీ ఏర్పడింది. కాగా జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ ఒంగోలు మండలం ఒలిచి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో బయాలజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న మామిడి పద్మజ కు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి కల్పించి అల్లినగరం హై స్కూల్ కు కేటాయిస్తూ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనితో పద్మజ ఆదివారం అల్లినగరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా ఆ పాఠశాలలో హెడ్మాస్టర్ గా పనిచేస్తూ పదవి విరమణ చేసిన దాసరి గురుస్వామి నుంచి చార్జీ తీసుకొని ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు .ఆ సందర్భాన్ని పురస్కరించుకొని నూతన ప్రధానోపాధ్యాయురాలు పద్మజను విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి ,విశ్రాంత సైన్సు స్కూల్ అసిస్టెంట్ ఎన్వి నారాయణ, ఆ పాఠశాల ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, చంద్రమోహన్ ,సుజాత, ప్రకాశరావు, శివరాం, గురువయ్య, బోధ నేతల సిబ్బంది వీరారెడ్డి, పకీరయ్య తదితరులు స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం నూతన ప్రధానోపాధ్యాయురాలు పద్మజ మాట్లాడుతూ దాసరి గురుస్వామి కి అందించిన సహాయ సహకారాలు కూడా తనకు కూడా అందించి పాఠశాల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి సహకరించాలని ఆమె ఉపాధ్యాయులకు ,బోధ నేతల సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. తనకు స్వాగతం పలికి సన్మానించిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, విశ్రాంతి స్కూల్ అసిస్టెంట్ ఎన్ వి నారాయణతో పాటు ఆ పాఠశాల ఉపాధ్యాయులకు, బోధ నేతర సిబ్బందికి పద్మజ ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బందితోపాటు గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, దాతల దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి తాను అంకిత భావంతో కృషి చేస్తానని నూతన ప్రధానోపాధ్యాయురాలు పద్మజ పెన్ పవర్ ప్రతినిధికి తెలిపారు.

# జూన్ 4 నుండి శ్రీగిరి బ్రహ్మోత్సవాలు

### - శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడి



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 01**

మరో దివ్య తిరుమలగా పేరొందిన ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠపాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలను జూన్ 4 నుండి 8 వ తేదీ వరకు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి వెల్లడించారు. ఆదివారం శ్రీగిరిలో ఏర్పాటైన బ్రహ్మోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో . శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల వివరాలను తెలియ చేసారు. కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వరానంద భారతీ స్వామి.. ఉత్తర పీఠాధిపతి శ్రీ దత్తేశ్వరానంద భారతీ స్వామి వారల దివ్య ఆశీస్సులతో.. పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం బ్రహ్మోత్సవాలు సంప్రదాయబద్ధంగా జరుగుతాయని పేర్కొన్నారు. **కార్యక్రమాల వివరాలు:** 4 వ తేదీ బుధవారం సాయంత్రం శ్రీగిరి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. విష్వక్సేన పూజ, మేదినీ పూజ, పుణ్యాహవాచనం మృత్సంగ్రహణం, వాస్తు హోమం, ధ్వజదండ, ధ్వజపట గరుడ ప్రతిష్ఠ జరుగుతాయి. 5 వ తేదీ గురువారం ఉదయం రక్షాబంధనం, భేరీ పూజ, ధ్వజారోహణం, విశేష స్నపన తిరుమంజనం, సాయంత్రం కుంభపూజ, బలిహోమం, శ్రీవారికి హను మంత వాహన సేవ సందర్భంగా పొన్నూరు వెంకట శ్రీనివాసులుచే ప్రహ్లాద చరిత్ర ఉపన్యాసం జరుగుతాయి. 6 వ తేదీ శుక్ర వారం సాయంత్రం 6.30 లకు శ్రీవారికి ఊంజల సేవ నిర్వహిస్తారు. శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వి వి ఎస్ వినోద్ కుమార్ చే గాత్ర కచేరీ జరుగుతుంది. 7 వ తేదీ శని వారం ఉదయం శ్రీవారికి చక్ర స్నానం,. సాయంత్రం 6.30 లకు శ్రీవారికి శేష వాహన సేవ..హైదారాబాద్ కు చెందిన రింద శరణ్య కూచిపూడి డ్యాన్స్ అకాడమీ కళాకారులచే కూచిపూడి నృత్య ప్రదర్శన జరుగుతాయి. 8 వ తేదీ ఆదివారం ఉదయం 9.30 లకు శ్రీవారి కళ్యాణం, సాయంత్రం 6 గంటలకు శ్రీవారి తిరు వీధి ఉత్సవం.. వాసవీ భజన మండలి టి టి డి దాస సాహిత్య ప్రాజెక్ట్ కళాకారులచే కోలాట ప్రదర్శన జరుగుతాయి. బ్రహ్మాండ నాయకుడైన శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే వివిధ ఆర్జిత సేవలలో పాల్గొన దలచిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేయించుకోవాలని నిర్వాహకులు సూచించారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీగిరి దేవస్థానం వేద పండితులు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### మండల తహసిల్దార్ వెంకటేశ్వరావు



**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 1**

పుల్లల చెరువు మండల కేంద్రంలో రేషన్ షాపులు ద్వారా నిత్యావసర సరుకుల కార్యక్రమాన్ని పున:ప్రారంభించిన పుల్లల చెరువు తహసిల్దార్ కె వెంకటేశ్వరావు. కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలుపరిచేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని తహసిల్దార్ కె వెంకటేశ్వరావు అన్నారు. ఆదివారం పుల్లల చెరువు మండల కేంద్రంలో రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని పుల్లల చెరువు తహసిల్దార్ కె వెంకటేశ్వరావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా రేషన్ డీలర్లు తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ వెంకటేశ్వరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పుల్లల చెరువు టీడీపీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, లక్ష్మణ్ కూటమి నాయకులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## వెన్నుపోటు ప్రభుత్వంపై నిరసన తెలుపుదాం

### ఒంగోలు పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ జూన్ 1**

అమలు కానీ అబద్దపు మోసపురితహామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ తీరుపై, జూన్ 4న వెన్నుపోటు దినంగా పాటిస్తూ నిరసన తెలుపుదామని ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో నాయకుల, కార్యకర్తలతో వెన్నుపోటు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చినా హామీలను గాలికి వదిలేసి, ఏదో సాధించినట్లు మహానాడు నిర్వహించి గొప్పలు చెప్పుకుంటున్నారని,ఇది సిగ్గచేటైనా కార్యక్రమమని ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. చంద్రబాబు చేసిన మోసాలు, అరాచకాలు, అన్యాయాలపై ప్రజలకు తెలిసేలా నిరసన తెలిపేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని అన్నారు. అనంతరం నాయకులతో, కార్యకర్తలతో పార్టీ కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ నాయకులు ఒంగోలు మూర్తిరెడ్డి, మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి,కృష్ణారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కోప్పర్తి ఓబులరెడ్డి, సర్పంచ్ రామవత్ అరుణబాయ్, సయ్యద్ బుజ్జి,సింగాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అధికారులు, కూటమి పార్టీల నేతలు

## గ్రామ గ్రామాన రేషన్ షాపుల వద్ద నెలకొన్న సందడి వాతావరణం.

చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అధికారులు, కూటమి పార్టీల నేతలు.

గ్రామ గ్రామాన రేషన్ షాపుల వద్ద నెలకొన్న సందడి వాతావరణం.









**కొమరోలు పెన్ పవర్ జూన్ 1**

కొమరోలు మండలంలోని 26 చౌక ధరల దుకాణాల ద్వారా ఆదివారం రేషన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. దీనితో రేషన్ షాపులకు కొత్త కళ వచ్చి గ్రామాలలో పండుగ సందడి వాతావరణం ఏర్పడింది. గత తెలుగుదేశం ప్రభుత్వంలో వినియోగదారులకు చౌక ధర దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ జరిగింది .అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేయించిన ఎండియూ వాహనాల ద్వారా రేషన్ను వినియోగదారుల ఇళ్ల వద్దకే చేరవేసే పథకానికి శ్రీకారం చుట్టింది. అయితే ఈ విధానం వలన అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతుందని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అవినీతి అక్రమాలకు అరికట్టేందుకు ఎండియు వాహనాలను ,ఆపరేటర్ల విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని అమలులోకి తెచ్చింది. జూన్ 1వ తేదీ నుంచి వినియోగదారులకు రేషన్ షాపుల ద్వారా బియ్యం పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది . అందులో భాగంగా మండలంలోని డీలర్లు అందరినీ తాసిల్దార్ కార్యాలయంలో సమావేశపరిచి వారికి తాసిల్దార్ భాగ్యలక్ష్మి , గిద్దలూరు ఎన్ఫోర్స్మెంట్ డీటీ రామనారాయణరెడ్డి పలు సూచనలు సలహాలు హెచ్చరికలు ఇస్తూ వినియోగదారులకు సక్రమంగా నిజాయితీగా రేషన్ పంపిణీ చేస్తూ ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని కోరారు. ఆ మేరకు ఆదివారం కొమరోలు మండలంలోని 26 రేషన్ షాపుల ద్వారా వినియోగదారులకు రేషన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఆ కార్యక్రమాలకు తాసిల్దార్ భాగ్యలక్ష్మి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆయా గ్రామాలలోని వీఆర్వోలు కూటమి పార్టీల నేతలు పాల్గొని రేషన్ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు .తాసిల్దార్ భాగ్యలక్ష్మి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తాతిరెడ్డి పల్లె , గోపానిపల్లె, తాటిచెర్ల తదితర గ్రామాలలోని చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ సందర్భంగా తాసిల్దార్ భాగ్యలక్ష్మి డీలర్లకు వినియోగదారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం డీలర్ల పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆమె డీలర్లను కోరారు. కొమరోలు పట్టణంలోని రెండు చౌక ధరల దుకాణాలకు సంబంధించిన ఎండియూ వాహనం గత రెండేళ్లుగా నిలిచిపోవడంతో వినియోగదారులు చౌక ధర దుకాణం వద్దకు వెళ్లి రేషన్ పొందేందుకు అలవాటు పడ్డారు. అయితే ఆదివారం చేపట్టిన రేషన్ పంపిణీ కార్యక్రమాల్లో భాగంగా కొమరోలు లోని 1,2 రేషన్ షాపుల లో ఏర్పాటు చేసిన రేషన్ పంపిణీ కార్యక్రమానికి కొమరోలు సహకార సంఘం మాజీ అధ్యక్షులు పులకుర్తి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇక మండలంలోని అన్ని రేషన్ షాపుల వద్ద జరిగిన రేషన్ పంపిణీ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన తెలుగుదేశం ,జనసేన, బిజెపి పార్టీల నేతలు , పాల్గొని రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ కార్యక్రమాలలో ఆయా గ్రామ సచివాలయాలకు సంబంధించిన వీఆర్వోలు, వీఆర్ఏలు ,పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టంగా అమలు జరిగేలా గట్టి చర్యలు

### మండల తహసిల్దార్ కృష్ణారెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జూన్ 1**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలుపరిచేందుకు అవసరమైన గట్టి చర్యలు తీసుకుంటున్నామని మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి చెప్పారు. ఆదివారం నాడు పొదిలి పట్టణంలోని రేషన్ షాపు ద్వారా నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా తహసిల్దార్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా రేషన్ డీలర్లు తమ విధులను నిర్వర్తించాలని సూచించారు ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎటువంటి అవకతవకలు చోటు చేసు ఉన్నా, ఊరుకునేదే లేదని తహసిల్దార్ కృష్ణారెడ్డి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటూరి వెంకట నారాయణ ప్రతాప్, మండల తెలుగుదేశం అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముల్లా కుద్దూస్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, డీలర్ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక భగవంతునికి సేవ



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 1**

గిద్దలూరు పట్టణంలోని స్థానిక గ్రంథాలయం లో జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బ్రహ్మానందాచారి ఆధ్వర్యంలో హిందీ ఉపాధ్యాయుడు డాక్టర్ మొర్రి పిచ్చయ్య యాదవ్ కు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సుదర్భంగా విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ముందుగా మొర్రి పిచ్చయ్య ను ఘనంగా బ్రహ్మానందాచారి సన్మానించారు. అనంతరం సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక సేవే భగవంతుని సేవని ఉపాధ్యాయుడైన డాక్టర్ పిచ్చయ్య ఇప్పటికే 500 సేవా కార్యక్రమాలు నిర్వహించటం సంతోషదాయాకమన్నారు ప్రతి ఏడాది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పరీక్షా సామాగ్రి తదితరాలు స్వంత నిధులతో అందించేవారని పేర్కొన్నారు. సన్మాన గ్రహీత డాక్టర్ పిచ్చయ్య యాదవ్ మాట్లాడుతూ పరోపకారం ఇదం శరీరం అనే నినాదంతో ప్రతి ఒక్కరు సామాజిక సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ప్రసన్న కుమారి, రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకట రామిరెడ్డి, యువ ప్రగతి అధ్యక్షుడు ఫరూక్, రత్నం తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేసవి శిక్షణ తరగతులల్లో ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు బహుమతులు,మిఠాయిలు పంచారు.

## రేషన్ సరుకుల పంపిణీ ప్రారంభం

### – పాల్గొన్న రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఎం డి మనజీర్ జిలానీ.. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 01**

ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ సరుకులను ప్రజలకు పంపిణీ చేసేలా చౌక ధరల దుకాణాలను పునః ప్రారంభించినట్లు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ చెప్పారు. ఆదివారం ఒంగోలులోని సంతపేట, రామ్ నగర్ లలో ఉన్న రేషన్ దుకాణాలను మేయర్ గంగాడ సుజాత, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించి కార్డుదారులకు సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమూన్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఎం.డి.యు. వాహనాల ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేయడం వలన సదరు వాహనదారులు ఎక్కడో ఒకచోట వాహనాన్ని నిలిపి సరుకులు ఇచ్చేసి వెళ్లిపోతున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో రేషన్ షాపుల వ్యవస్థను పునఃప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 65 ఏళ్లు పైబడిన కార్డుదారులు ఉంటే వారికి ఇంటి వద్దే రేషన్ సరుకులను అందించేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. బియ్యం, చక్కెరతో పాటు వచ్చే నెల నుంచి రాగులు, జొన్నలను కూడా రేషన్ షాపుల ద్వారా ఇస్తామన్నారు. చౌకధరల దుకాణ వ్యవస్థను పునః ప్రారంభించడం వలన డీలర్లకు భృతి లభిస్తున్నదని, రాబోయే రోజుల్లో వీటిని మినీ మార్టులుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఆ విధంగా కూడా మార్చుకోవచ్చని చెప్పారు. మేయర్ మాట్లాడుతూ మొబైల్ వాహనాల కోసం ఎదురుచూసే పని లేకుండా కార్డుదారులే తమకు అనువైన సమయంలో సరుకులు తీసుకునేలా ప్రస్తుత విధానం ద్వారా వెసులుబాటు కలుగుతుందన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు

### – లాడ్జిలు హోటళ్ల నిర్వాహకులకు ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాస రావు హెచ్చరిక



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 01**

శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ రాయపాటి.శ్రీనివాసరావు ఒంగోలు పట్టణంలో లాడ్జిలు, హోటళ్ళ యజమానులు, నిర్వాహకులతో ఒంగోలు పోలీస్ కల్యాణ మండపంలో ఆదివారం ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో, లాడ్జిలు, హోటళ్లలో భద్రతా ప్రమాణాలను పెంపొందించడం, అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడం, నిబంధనలను పక్కాగా అమలు చేయడం వంటి అంశాలపై డిఎస్పీ పలు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఒంగోలు సబ్ డివిజన్ డిఎస్పీ మాట్లాడుతూ ప్రసిద్ధి చెందిన ప్రకాశం జిల్లాలో లాడ్జిలు, హోటళ్లు ప్రధాన పాత్ర పోషిస్తాయని, భద్రత పర్యాటకుల విశ్వాసాన్ని పెంపొందించడంలో కీలకమన్నారు. సీసీ కెమెరాలు హోటల్ ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, పార్కింగ్ ప్రాంతాలు, ఇతర కీలక ప్రదేశాలలో తప్పనిసరిగా హై-క్వాలిటీ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఈ కెమెరాలు నిరంతరం పనిచేస్తూ రికార్డింగ్‌ను భద్రపరిచేలా చూడాలన్నారు. గదులను కేటాయించే ముందు ప్రతి అతిథికి సంబంధించిన అసలు గుర్తింపు కార్డు (ఆధార్, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్ మొదలైనవి)ను తప్పనిసరిగా పరిశీలించి, దాని జిరాక్స్ కాపీని లేదా డిజిటల్ స్కాన్‌ను భద్రపరచాలని సూచించారు. అనుమానాస్పదంగా అనిపించినట్లయితే, అదనపు గుర్తింపు కార్డులను తీసుకోవాలన్నారు. అతిథుల వివరాలు, బస చేసే సమయం, వారి స్వస్థలం వంటి సమగ్ర సమాచారాన్ని నమోదు చేసే రిజిస్టర్లను పక్కాగా, క్రమబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వరాదని, అనుమానాస్పద వ్యక్తులు లాడ్జిల్లో బస చేసిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిచ్చినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. మైనర్ బాలికను తీసుకొని ఎవరైనా వచ్చినప్పుడు ఉన్నప్పుడు అనుమానస్పదంగా ఉంటే రూమ్ లు ఇవ్వకూడదని, ఏదైనా అనుమానాస్పద వ్యక్తి లేదా సమూహం గురించి, లేదా అసాధారణ ప్రవర్తన గురించి గమనించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీసులు అడిగినప్పుడు అన్ని రకాల సహకారాన్ని అందించి, అవసరమైన సమాచారాన్ని అందించాలన్నారు. ఈ సమావేశంలో ఒంగోలు తాలూకా సీఐ విజయ కృష్ణ, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, టౌన్ ఎస్సైలు హరిబాబు, ఫణి భూషణ్, పున్నారావు, యస్.వి. రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల కోసం కాల్ సెంటర్ 1100 ఏర్పాటు – జిల్లా కలెక్టర్ వెల్లడి



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 01**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారము కొరకు "కాల్ సెంటర్ 1100 ను ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కాల్ సెంటర్ ద్వారా ప్రజలు వారి సమస్యలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చునని తెలియజేశారు. అర్జీదారులు 1100 నెంబర్ కు డయల్ చేసి, తమ సమస్యను విన్నవించిన యెడల ఆన్లైన్ నందు రిజిస్టర్ చేసి సంబంధిత అధికారికి వారి సమస్యను పంపి తద్వారా పరిష్కరించి, వారి మొబైల్ నెంబర్ కు ఎస్ఎంఎస్ ద్వారా నిర్ధారణ సందేశము పంపబడుతుందని తెలియజేశారు. ప్రజలు వారి అర్జీ యొక్క స్తితి,సమాచారం కొరకు 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చునని, కావున జిల్లా లోని యావన్మంది ప్రజలు వారి సమస్యల పరిష్కారం కొరకు కాల్ సెంటర్ 1100 వినుయోగించుకొనవలసినది గా కోరారు.

# పొడలకొండపల్లిలో రేషన్ షాప్ పునఃప్రారంభం

**గిద్దలూరు పెన్ పవర్ జూన్1**

గిద్దలూరు మండలంలోని పొడలకొండపల్లి లో ఆదివారం నాడు ప్రభుత్వ ఆదేశాల మేరకు పాలేరు కొండా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యావసర సరుకుల రేషన్ షాపును తెలుగుదేశం నాయకులు జయరామిరెడ్డి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. ఒకవైపు ప్రజాసంక్షేమం మరోవైపు రాష్ట్ర అభివృద్ధి రెండు రెండుకండ్లుగా భావించి ముందుకు సాగుతుందన్నారు. గత ప్రభుత్వం హయాంలో రేషన్ బండ్లు ఎప్పుడు వస్తాయో తెలీని పరిస్థితి యని , నాడు రేషన్ కోసం లబ్ధిదారులు పనిపాఠవాలు మాని ఎదురుచూడాల్సిన దుస్థితియని, దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రయోజనం దృష్ట్యా రేశంషాపులను పునఃప్రారంభం చేసిందన్నారు. ప్రస్తుతం నెల 1వ తేదీనుంచి 15 తేదీ వరకు రేషన్ షాపుల్లో రేషన్ పొందవచ్చున్నారు . బియ్యం ఉచితం కాగా, మిగతా సరుకులు ప్రభుత్వం నిర్దేశించిన ధర లు వెచ్చించి తీసుకోవాలని ,జయరామిరెడ్డి కోరారు. త్వరలోనే తల్లికి వందనం, మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం తదితర సంక్షేమ పథకాలు అమల్లోకి రాబోతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యమన్నారు.



## వైభవంగా అంకాలమ్మ తల్లి తిరణాల





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 1**

గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామంలో వెలసిన శ్రీ అంకాలమ్మ తల్లి తిరుణాళ్ళ మహోత్సవం ఘనంగా నిర్వహించారు . గిద్దలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి తిరుణాళ్ళ సందర్భంగా దేవస్థానం వద్ద మధ్యాహ్నం అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. అంకాలమ్మ తిరుణాల సందర్భంగా ఎద్లు బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఆరుపళ్ల విభాగం ఎద్దుల బండలాగుడు పందెంను టీడీపీ నాయకులు చేరెడ్డి జయరాం రెడ్డి, కర్ణాటి రామసుబ్బారెడ్డి ప్రారంభించారు.ఈ పోటీల్లో 9 జతల ఎద్దుల కాండ్లు పాల్గొన్నాయి. వీరిలో మొదటి బహుమతి 30000 రూపాయలు బి చంద్రశేఖర్ రెడ్డి పాతపాడు గ్రామం ఎడ్ల జత కైవసం చేసుకోగా,రెండవ బహుమతి 25000 రూపాయలు వేగినాటి ఓసూరారెడ్డి, ఖాజీ పురం గ్రామ ఎడ్ల జత గెలుపొందింది. ముండ్లపాడు గ్రామంలో జరుగిన అంకాలమ్మ అమ్మవారి ఉత్సవంలో టీడీపీ నాయకులు బొమ్మినేని వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ మెంబర్ పఠాన్ సైదుపీరా ఖాన్, షేక్ భాష, మండ్ల రంగనాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిల్డర్ రాజ్ రాణే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గూడంశెట్టి రవికుమార్



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 1**

ప్రముఖ పారిశ్రామికవేత్త బిల్డర్ రాజ్ రాణే జన్మదిన వేడుకల శుభ సందర్భంగా చంద్రశేఖరపురం మండల జనసేన పార్టీ నాయకులు గూడంశెట్టి రవికుమార్ వారి స్వగృహములో కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన బోడా ప్రసాద్

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 1**

చంద్రశేఖరపురం మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో గల కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ టు లో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మెరుగైన విద్యా బోధన అందిస్తామని ఇంటింటికి తిరిగి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వెన్ వెంకట్రామయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.



## ఘనముగా పూర్వ విద్యార్థుల

# ఆత్మీయ సమ్మేళన మహోత్సవ వేడుకలు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 1**

చంద్రశేఖరపురం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980-81 నుంచి 1990-91 సంవత్సరములో చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన మహోత్సవ వేడుకలు ఘనముగా నిర్వహించారు. చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవాలన్న ఆలోచనతో కోఆర్డినేటర్ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకొని ఈరోజు కలుసుకొని బాల్యంలో చదువుకున్న పాఠశాలలో తీపి గుర్తులను గుర్తు చేసుకుంటూ ఒకరికొకరు అభినందనలు తెలుపుకొని నాటి జ్ఞాపకాలు నేటి పరిస్థితులు ఒకరికొకరు చెప్పుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు పూర్వ విద్యార్థులు ముందుగా సరస్వతి దేవి విగ్రహమునకు పూలదండలు వేసి పూజలు నిర్వహించారు అనంతరం చైతన్య రెడ్డి అధ్యక్షత వహించి ఆనాడు విద్య బోధనలు నేర్పిన గురువులు ఓ మాలకొండ రెడ్డి, అర్జున్ ప్రకాష్ రెడ్డి గోవిందయ్య లను వేదిక మీదికి ఆహ్వానించారు తదుపరి గురువులకు ఆదర్శప్రాయుడు మార్గదర్శి వైన సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బ్యాచ్ ల వారిగా పూర్వ విద్యార్థులను వేదిక మీదికి ఆహ్వానించి పరిచయ కార్యక్రమం నిర్వహించారు అనంతరం పూర్వ విద్యార్థి భోజన దాత బోయళ్ళ నారాయణరెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం విద్య బోధనలు నేర్పిన గురువులు చేతుల మీదుగా పూర్వ





విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవ మెమెంట్ ను అందుకొని వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ ఎక్కడెక్కడో స్థిరపడిన పలువురు పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం మాకు ఆనందాన్నిచ్చిందని తెలిపారు అనంతరం గురువులకు పూర్వ విద్యార్థులు శాలువా తో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి మెమెంటోలు అందజేశారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో చంద్రశేఖరపురం ఉపసర్పంచ్ పాములపాటి నర్సయ్య, పూర్వ విద్యార్థులు చైతన్య రెడ్డి, బోయళ్ళ నారాయణరెడ్డి, సంగిశెట్టి పేరయ్య, పట్నం తిరుపతయ్య, సమీసీర్, కనకయ్య, రమణారెడ్డి, ప్రసాదు, పెరుగు శ్రీను, అమడసాని బాలకేశవరెడ్డి, రత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### గత వైకాపా ప్రభుత్వంలో రేషన్ పంపిణీలో భారీ అవకతవకలు

### ఆ అక్రమాలకు అడ్డుకట్ట వేయటం కోసమే ఈ చర్యలు

### రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ పున:ప్రారంభం



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 1**

గిద్దలూరు పట్టణంలో రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ పున: ప్రారంభమును ఆదివారం ఉదయం కోటగడ్డ సచివాలయ పరిధిలో బ్రిటన్ స్ట్రీట్ చౌక ధరల దుకాణం వద్ద గిద్దలూరు తాసిల్దార్ ఆంజనేయ రెడ్డి చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని, గత ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన రేషన్ పంపిణీ వాహనాలు సక్రమంగా పనిచేయక పోవటం, తో లబ్ధి దారులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి యని కానీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈదుస్థితిని గమనించి నేరుగా రేషన్ డీలర్ వద్దనే నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమం పునఃప్రారంభం చేసిందన్నారు. ఇప్పటికేదీపం పథకం, సామాజిక పెంషన్లు చెప్పిన ప్రకారం పెంచి పంపిణీ చేస్తోందన్నారు, రాబోవు కాలంలో తల్లికి వందనం, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలక్ష్యమన్నారు. కార్యక్రమాన్ని కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బి. బాలయ్య, జడ్పిటిసి బుడతా మధు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ బాలీశ్వరయ్య , సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ రామ్ నారాయణ రెడ్డి, వీఆర్వో వై పి రంగయ్య, కౌన్సిలర్ లొక్కు. రమేష్ రెవెన్యూ శాఖ సిబ్బంది, వీఆర్వోలు ,వార్డు కౌన్సిలర్లు టిడిపి వార్డు ఇన్చార్జులు, టిడిపి నాయకులు కార్యకర్తలు, రేషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దేశభక్తి ముసుగులో విధ్వంస రాజకీయాలు చేస్తున్న

# బిజెపి రాష్ట్ర కాంగ్రెస్ నేత షేక్ సైదా




**పొదిలి, పెన్ పవర్, జూన్ 1**

దేశభక్తి ముసుగులో భారతీయ జనతా పార్టీ విధ్వంసకర రాజకీయాలను చేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తీవ్రంగా విమర్శించారు ఆదివారం నాడు మండల కేంద్రమైన తర్లు పాడు లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో సైదా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సైదా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు ప్రస్తుతం నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో అభివృద్ధి అటకెక్కిం దని, నరేంద్ర మోడీ సర్కార్ బడా పారిశ్రామికవేత్తలకు భారత సంపదను దోచిపెడుతుందని సైదా తీవ్రంగా విమర్శలు గుప్పించారు అంతేకాకుండా నరేంద్ర మోడీ తమ ఉనికిని చాటుకునేందుకు మత విద్వేషాలను ప్రేరేపించే విధంగా భారత ప్రభుత్వం ప్రయత్నిస్తుందని సైదా ఆక్షేపించారు అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం స్థానంలో అనధికారికంగా మనస్మృతిని అమలు చేయడానికి బిజెపి పూనుకుందని సైదా విమర్శించారు హిందూ, ముస్లిం, క్రైస్తవుల మధ్య సోదర భావం దెబ్బతినే విధంగా బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతుందని సైదా విమర్శించారు కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారుతో తన ప్రయోజనాలను కాపాడుకునేందుకు రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా దోస్తీ చేస్తుందని సైదా ఆక్షేపించారు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన జగన్ మోహన్ రెడ్డి కూడా తనకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని సైదా విమర్శించారు అందువల్ల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తూ ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించాల్సి వస్తుందని సైదా చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కే వెంకటకృష్ణారెడ్డి, పి విజయ్ రాజ్, ఎం ప్రసన్న రాజు, జి కోటేశ్వరరావు, పి వెంకటేశ్వర రెడ్డి, షేక్ రెహనాబాను తదితరులు పాల్గొన్నారు.


## చిన్నలాటిరిపి సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్‌కు అంతరాయం



**గుడ్లూరు, పెన్ పవర్, జూన్ 01:**

మండలం పరిధిలోని చిన్నలాటిరిఫి సబ్ స్టేషన్ వద్ద నుండి నరసాపురం వరకు గల 33 కెవి విద్యుత్ లైనులో మరమ్మతులు కారణంగా నేడు అనగా 2వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని గుడ్లూరు ఇన్చార్జ్ ఏఈ(విద్యుత్) మధుబాబు ఆదివారం తెలిపారు. ఈ 33 కెవి లైన్ మరమ్మతుల కారణంగా వాటి పరిధిలో ఉన్న చిన్నలాటిరిపి, పెదలాటరిఫి, జానకంపేట, నరసాపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోనున్నదని, ప్రజలు విద్యుత్ అసౌకర్యాన్ని అర్థం చేసుకొని, సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు. మరమ్మతుల అనంతరం విద్యుత్ సరఫరా యధావిధిగా అందించబడునని, వ్యవసాయ కరెంటు కూడా ఇవ్వబడునని ఏఈ మధుబాబు తెలియజేశారు.

## కోవిలంపాడు లో రేషన్ షాపును ప్రారంభించిన అమడసాని



**చంద్రశేఖరపురం పెన్ పవర్ జూన్ 1**

చంద్రశేఖరపురం మండలంలోని కోవిలంపాడు గ్రామంలో రేషన్ షాపును గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమడసాని బాల కేశవరెడ్డి ప్రారంభించారు ఈ సందర్భముగా మాట్లాడుతూ ఇప్పటినుండి రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు రేషన్ డీలర్ వద్ద పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ సరుకులు షాపు వద్దనే తీసుకోవాలని తెలిపారు ప్రభుత్వ ఆదేశాల మేరకు వికలాంగులకు వృద్ధాప్యంలో షాపు దగ్గరకు రాలేని వారికి డీలర్లే సరుకులు డోర్ డెలివరీ చేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, విద్యా కమిటీ చైర్మన్ సందలూరి బాలకాశయ్య, కేశవరెడ్డి, రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేసిన సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ

## యశ్వంత్ సాయితేజ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించిన సబ్ కలెక్టర్.

## ట్రస్ట్ నిర్వాహకులు అజయ్ బాబుకు అభినందనలు తెలిపిన సబ్ కలెక్టర్...







**గుడ్లూరు, పెన్ పవర్, జూన్ 01:**

విద్యార్థినీ, విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే చదివే ఒక సాధనంగా మలచుకొని, పట్టుదలతో కృషి చేస్తే అనుకున్నది సాధించి ఉన్నత శిఖరాలను చేరవచ్చునని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ అన్నారు. గుడ్లూరు అభ్యుదయ పాఠశాలలో యశ్వంత్ సాయితేజ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రతిభ వంతులైన విద్యార్థుల అభినందన కార్యక్రమమునకు ఆదివారం సబ్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత యశ్వంత్ సాయి తేజ చిత్రపటానికి పూలమాలవేసి సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ నివాళులర్పించారు. పదవ తరగతిలో 500 కు పైగా మార్కులు సాధించిన మండలంలోని అన్ని పాఠశాల విద్యార్థినీ, విద్యార్థుల అభినందన సభకు హాజరై విద్యార్థుల బంగారు భవిష్యత్తుపై ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ శ్రీ పూజ మాట్లాడుతూ పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు కూడా పట్టుదలతో చదివి ఇంటర్మీడియట్ అనంతరం అనేక రంగాల్లో ఉన్న అవకాశాల్ని అందిపుచ్చుకోవడానికి ప్రయత్నం చేయాలని



సబ్ కలెక్టర్ తెలియజేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైన పట్టుదలతో చదవగలిగితే సాధించలేనిదంటూ ఏమిలేదని సబ్ కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల మనోభావాల్ని అర్థం చేసుకొని ఏ రంగాలపై అభిరుచి ఉన్నదో తెలుసుకొని తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలన్నారు. పాఠశాలలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఒత్తిడి లేకుండా బోధించాలన్నారు. ఎలక్ట్రిక్ రంగంలో సెల్ ఫోను ఒక ఆయుధంగా ఉపయోగించుకోవచ్చు అని విద్యార్థులకు తెలియజేశారు. సెల్ ఫోన్లు చార్జీ ఫీట్ అనే ఆప్షన్ ద్వారా 1620 సంవత్సరాలు కు సంబంధించిన శాస్త్రవేత్తలు తెలియజేసిన సమాచారం ఏ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉన్నాయో తెలుసుకోవటం ఆసక్తి ఉన్న రంగాలపై పట్టు సాధించేందుకు ప్రతి విద్యార్థి ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ కలగారెడ్డి అధ్యక్షత వహించగా, యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్టు నిర్వాహకులు అజయ్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థిని విద్యార్థులకు సబ్ కలెక్టర్ శ్రీ పూజ తన చేతుల మీదుగా నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మండలంలోని పదో తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కలగారెడ్డి, యేసుబాబు, మాలతి, ఫణీంద్ర, హైస్కూల్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, చిన్నయ్య, గుడ్లూరు హైస్కూల్ ఉపాధ్యాయుని పద్మావతి, యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు అద్దంకి అజయ్ బాబు, రాజేశ్వరి దంపతులు, వారి చిన్న కుమారుడు నవంత్, ఆ ట్రస్ట్ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులుగా శివ శేషు రెడ్డి



**పెన్ పవర్ కారంపూడి జూన్ 1**

కారంపూడి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ కి కొత్తగా నియమితులైన గౌరవనీయులు ప్రధానోపాధ్యాయులుగా శివ శేషు రెడ్డి గారికి అభినందనలు తెలపటానికి అప్పటి 2006 నుంచి 2008 వరకు పనిచేసిన ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రధానోపాధ్యాయులు గారికి కృతజ్ఞతలు తెలిపారు పాఠశాల అభివృద్ధికి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని మీ వంతు కృషి చేయాలని అభినందించారు.

## పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం- ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 01**

పెడన పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రమిస్తున్నారని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని యిమ్మడి. పద్మావతి 7 వ నెంబర్ రేషన్ షాపును ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ బియ్యం అక్రమ రవాణా అడ్డు కట్టకే కోసమే ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువులు పంపిణీ పునః ప్రారంభించిందని ఆయన అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఇంటింటికి బియ్యం సరపరా కార్యక్రమాన్ని ప్రారంభించి వైసిపి కార్యకర్తలు నాయకులు ద్వారా బియ్యం విదేశాలకు అక్రమ రవాణాన్ని ప్రోత్సహించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, తహసీల్దార్ కూనప రెడ్డి. అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మన్నెం గోపాలరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య, బూసం. ఆనందరావు, జనసేన కౌన్సిలర్ మట్టా. పావని, రంగయ్య నాయుడు, కమ్మగంటి వెంకటేశ్వరరావు, యిమ్మడి. నాగపోతారావు, రేషన్ షాప్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో

# భక్తి శ్రద్ధలతో పూజలు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 1**

చంద్రశేఖరపురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం నందు శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో భక్తులు భక్తిశ్రద్ధలతో ఆదివారం విశేష పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారి విగ్రహానికి అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్ దేవతామూర్తులను పట్టు వస్త్రాలు, పూలమాలలతో అలంకరణ చేసి ఆలయ అర్చకులు మంకాల ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ ఆవరణలో గల గోశాల నందు గోమాతను పూజించి గోపూజ నిర్వహించారు స్వామివారికి భజంత్రీల నడుమ మహా నైవేద్యం పొంగళ్ళు సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు గోత్ర నామాలతో పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, కండక్టర్ మధు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

## రేషన్ మాఫియాను అరికట్టడానికే చౌక ధరల దుకాణం షాపు వద్ద పంపిణీ

**బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ ఛైర్మెన్ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు**

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 1**

గత ప్రభుత్వ హయాంలో ఇంటింటికి రేషన్ పేరుతో రేషన్ మాఫియా సాధారణ ప్రజల వద్ద నుంచి పేద ప్రజల బియ్యాన్ని దోచుకుని విదేశాలకు అమ్ముకోవడం చేశారని దానినీ నివారించడం కోసమే తిరిగి పాత పద్ధతిలో చౌక ధరల దుకాణం షాపు వద్ద కార్డుదారులకు బియ్యం,సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు అన్నారు. ఆదివారం 11వ వార్డులోని వైయస్సార్ కాలనీలో ఉన్న చౌక ధరల దుకాణాన్ని సందర్శించి ఆయన ప్రారంభించారు. అనంతరం కార్డుదారులకు ఇచ్చే బియ్యం పంపిణీ విధానాన్ని ఆయన పరిశీలించారు.రేషన్ కార్డు దారులు ప్రతి ఒక్కరు ఇదే పద్ధతిలో ప్రతి నెల ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు ఇన్చార్జి పసుమర్తి ఎలమంద,వార్డు ప్రధాన కార్యదర్శి కుప్పాల నరసింహా, కాగిత రవి,మల్లెల స్వామేలు, తదితరులు పాల్గొన్నారు.



# ఖరీఫ్ సాగుకు రైతులు సిద్ధంగా ఉండాలి



**కొనకనమిట్ల పెన్ పవర్ జూన్ 1**

మండలంలోని మునగపాడు మరియు వెలిగండ్ల గ్రామాలలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ లో భాగంగా ప్రీ-ఖరీఫ్ కార్యక్రమాన్ని దర్శి నోడల్ ఆఫీసర్ టి.మానస ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రాబోయే ఖరీఫ్ కు రైతులు ఏవిధంగా శాస్త్రవేత్తల సలహాలతో సన్నదమవ్వాలో తెలిపారు.అదేవిధంగా కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభ్యున్నతికి చేయూతగా అందించే వివిధ రకాల పథకాల గురించి ఈ కార్యక్రమం ద్వారా రైతులకు తెలియజేశారు.భూసార పరీక్షలను ఖరీఫ్ సాగుకు ముందే చేయించుకొని ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవ్వాలని సూచించారు.అనంతరం సీనియర్ శాస్త్రవేత్త(కీటక) బాల మురళీధర్ నాయక్ మాట్లాడుతూ...ఖరీఫ్ సాగుకు సన్నద్ధమయ్యే రైతులు ముందుగా వారి పొలాలను లోదుక్కులు చేపట్టాలని తద్వారా భూమి నుండి ఆశించే వేరుకుళ్ళు తెగుళ్ళ నుండి పంటలు రక్షించుకోవచ్చునని అన్నారు.అంతేకాకుండా కలుపును కూడా సమర్థవంతంగా అరికట్టవచ్చునని తెలిపారు.అదేవిధంగా వరిలో వచ్చే ఉల్లికోడు,మొక్కజొన్నలో కత్తెరపురుగు,కందిలో కాయ ఈగ,మారుక మచ్చల పురుగు నివారణకు సస్యరక్షణ మరియు యాజమాన్య పద్ధతులను వివరించారు.పశు వైద్యాధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ...పశువులలో సీజనల్ లో వచ్చే వ్యాధులు వాటి యాజమాన్య పద్ధతులకు గురించి వివరించారు.అదేవిధంగా కోళ్ళ పెంపకం,గొర్రెల పెంపకం,మేకల పెంపకం మొదలకు పశువు పెంపకాలు %--%రైతులు చేపట్టవల్సిన యాజమాన్య పద్ధతులను తెలియజేశారు.ఏఈఓ పి.రవి కాంత్ మాట్లాడుతూ ...కౌలు కు సాగు చేసే రైతులు సిసిఆర్సి కార్డులు తీసుకోవాలని వాటి యొక్క ఉపయోగాలు తెలియచేసారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండ ప్రతీ రైతు చేయించుకోవాలని మరియు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే వివిధ పథకాల వివరాలను తెలియజేశారు.రైతులకు 50% సబ్సిడీలో పచ్చరొట్టే ఎరువులకు సంబందించిన విత్తనాలను అందజేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఆయా అనుబంధ శాఖల అధికారులు ఈ కార్యక్రమం ద్వారా వారు అందించే సేవలను గురించి రైతులకు క్లుప్తంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు స్వయంగా వారి వారి సమస్యలను నేరుగా అధికారులకు వివరించి వారి సమస్యలకు పరిష్కారాన్ని పొందారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ బి.విక్రమ్,శ్రీ ఓబయ్య, ఎంఐఓ,వి.ఏ.ఏ మరియు వివిధ అనుబంధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.

# గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

## - జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

## - రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ గేమ్స్‌లో మెరిసిన మహిళా క్రీడాకారులను అభినందన



**క్రైం రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూన్ 01**

ప్రతి ఒక్క క్రీడాకారురాలు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకుని జీవితంలో వారికి ఎదురయ్యే గెలుపోటములను సరిసమానంగా స్వీకరించినప్పుడు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. 12 వ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ గేమ్స్ లో విజేతలుగా నిలిచిన మహిళా క్రీడాకారులను ఆదివారం మినీ స్టేడియంలో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, పలు పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ మహిళలు క్రీడా రంగంలోనూ ఎంతో ప్రతిభ కనబరుస్తున్న విషయం ఈ విజయాలతో స్పష్టమవుతోందన్నారు. శ్రమ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ విభాగంలోనైనా మహిళలు ముందుకు రావచ్చునన్నారు. క్రీడలతో వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయన్నారు. రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు సాధించడం సంతోషకరమని, భవిష్యత్తులో మరింత మంచి నైపుణ్యాన్ని కనబర్చి ప్రకాశం జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. అందరూ తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలని కోరారు. ప్రకాశం జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించి నేషనల్ స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి పోలీస్ శాఖ తరుపున బహుమతులు అందజేస్తామన్నారు. ఈ పోటీలు మే 31 జూన్ 2 వరకు 18 జిల్లాలకు చెందిన సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్ విభాగాలకు చెందిన క్రీడాకారులు 422 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు తాలూకా సీఐ విజయ కృష్ణ, డిఎస్ డి ఓ. రాజరాజేశ్వరి, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి భక్తధ్రువుడు, ప్రకాశం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జి.పవన్ కుమార్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.




# రేపు కొడాలికి రానున్న రాష్ట్ర మంత్రులు

## ఏఎంసీ ప్రమాణ స్వీకార సభ జయప్రదం చేయాలి



**పెన్ పవర్ జూన్ 1 చల్లపల్లి**

సభా ప్రాంగణం పరిశీలించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ జూన్ 2వ తేదీ ఘంటసాల ఏఎంసీ ప్రమాణ స్వీకార సభ జయప్రదం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం ఘంటసాల మండలం కొడాలి మార్కెట్ యార్డ్ ఆవరణలో సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. సభా ప్రాంగణంలో ఏర్పాట్లపై నాయకులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సోమవారం ఉదయం 10 గంటలకు ఘంటసాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మనుగా జనసేన పార్టీ వీర మహిళ తోట కనకదుర్గ, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార సభకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇంచార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ మెంబర్ చిరువోలు బుచ్చిరాజు, జనసేన జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు విచ్చేయనున్నట్లు తెలిపారు. సభకు రాష్ట్ర మంత్రులు తరలిరానున్న నేపథ్యంలో ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని సూచించారు. ఆయన వెంట అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ వేమూరి సాయి వెంకటరమణ, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, జనసేన మండల అధ్యక్షులు కోన రాజశేఖర్, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), సర్పంచ్ చలపాటి రాణి, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నానీ), బొందలపాటి వీరబాబు, మోర్ల శివ, గుత్తికొండ వరప్రసాద్, గంగిశెట్టి బాబూ రాజేంద్ర, సుగ్గన పవన్ కుమార్, కొండవీటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అనివేటి మండప నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు :అంకమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

## ఇటీవల జరిగిన వేలంపాట రూముల ప్రాంతాన్ని పరిశీలన

## తిరునాళ్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణాన్ని చేపడతాం








**కందుకూరు పెన్ పవర్, జూన్ 1**

శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ అనుసంధానంగా నిర్మిస్తున్న అనివేటి మండప నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. కందుకూరు ప్రాంత ప్రజల ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఇటీవల 24 రూములకు వేలంపాట జరగగా, ఆ స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. త్వరతిగతిన రూముల నిర్మాణాన్ని పూర్తి



చేయాలన్నారు. భవిష్యత్తులో తిరునాళ్ళు జరిగితే ఎటువంటి ఇబ్బంది లేకుండా రూముల నిర్మాణాన్ని చేపడుతున్నామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. తూర్పు వైపు రోడ్డుకు 40 అడుగుల స్థలం ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కార్తీక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, శిల్పి శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, కొడాలి కోటేశ్వరరావు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, వడ్లమూడి సురేష్, అల్లం వెంకటేశ్వర్లు, మేడ మల్లికార్జున, చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్,చక్క కేశవ, రావూరి రామకోటయ్య, చుండూరి శ్రీను, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**లింగసముద్రం పెన్ పవర్ జూన్ 1**

మండలంలోని చిన్న పవని సబ్ స్టేషన్ పరిధిలో 33/11 కెవి మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ప్రజల సహకరించాలని ఏడిఈ విజయబాబు ఏఈ ఫిరోజ్ లు ఆదివారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. చినపవని, పెద్ద పవని, ముత్తం వారి పాలెం, ముత్యాలపాడు తదితర గ్రామాలలో విద్యుత్తుకు అంతరాయం కలుగుతుందని ప్రజల సహకరించాలని కోరారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఇంటూరి రాజేష్



**కందుకూరు పెన్ పవర్, జూన్ 1**

హైదరాబాదు లోని ప్రగతి నగర్ లో కందుకూరు మండలం కొండ ముడిసుపాలెం గ్రామ నివాసి కందుకూరు పట్టణంలోని ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్ అధినేత పోడపాటి గంగయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆగస్టు 20 నుంచి ఒంగోలులో సి పి ఐ రాష్ట్ర మహా సభలు

**- సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య**







**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 01**

ఆగస్టు 20నుండి 25వరకు ఒంగోలు లో జరగనున్న సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలను పార్టీ యావత్ ఐక్యంగా కృషి చేయాలని సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ఒంగోలులోని మల్లయ్యలింగంభవన్ లో సిపిఐ ఒంగోలు నగర 14వ మహాసభలుఘనంగా జరిగాయి. ఈ మహాసభలకు కె. అంజయ్య, ఇస్తర్ల నరసింహారావు,సి. హెచ్. వెంకటేశ్వర్లు అధ్యక్షవర్గం గా వ్యవహారించ్చారు. తోలుతా పార్టీ ఒంగోలు నగర సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది ముదివర్తి రాఘవరావు జెండా ఆవిష్కరించారు. ఈ సభలో ఈశ్వరయ్య మాట్లాడుతూ స్వయం ప్రకటిత దేశ భక్తులుగా పోజులు కొడుతున్న బిజెపి,ఆర్ యస్ యస్ లాంటి మతోన్మాద రైటిస్తులు, అదాని, అంబానిలాంటి కార్పొరేట్ల కబంద హస్థాలలో భారత దేశం, అర్ధక వ్యవస్థ, రాజకీయాలు చిక్కి నలిగి పోతున్నాయని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశసంపదను కార్పొరేట్లకు దోచిపెడుతూ దేశాన్ని అప్పుల ఉబిలోకి నెట్టివేస్తున్నారని అందుకు నిదర్శనమే దేశం అప్పు నేడు2లక్షలా40వేల కోట్లకు చేరిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను అత్యంత కారుచౌకగా అదాని, అంబానికి అమ్మేస్తున్నారని ఈశ్వరయ్య అన్నారు. ఒకవైపు పాకిస్తాన్ తో శాంతి శాంతి చర్చలు జరుపుతున్న కేంద్ర ప్రభుత్వం, శాంతిచర్చలకు వస్తామని ప్రకటించిన మావోయిస్టుపార్టీల పైన ఆపరేషన్ ఖగార్ పేరుతో దండాకారణ్యంలో మారణ హోమం సృష్టిస్తూ అమాయక ఆదివాసియులను, మావోయిస్టులను అత్యంత పాసవికంగా కాల్చి చంపుతున్నారని, మావోయిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శి నంబాల కోటేశ్వరరావు శవాన్నికోర్టు చెప్పిన బంధువులకు అప్పగించకుండా అడవిలోనే శవాన్ని కాల్చివేయడం ప్రభుత్వ నిరంకుశ చర్యలకు నిదర్శనమని ఈశ్వరయ్య అగ్రహారం వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి యం.యల్. నారాయణ మాట్లాడుతూ ఈనెల 21,22,23 తేదీ లలో దర్శిలో జరుగుతున్న పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అంతరం నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు ప్రవేశ పెట్టిన కార్యకలాపాల నివేదికను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. రామకృష్ణ, నగర సీనియర్ నాయకులు కారుమూడి నాగేశ్వరావు, నూనే మోహన్ రావు,ఆదినారాయణ వీరితోపాటు నగరంలోని పార్టీ నాయకులు, సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# సివిల్ సర్వీస్ ర్యాంకర్ అన్ను కౌశిక్ నరసింహంకు అభినందన సభ

## పాల్గొన్న రాష్ట్ర మంత్రి స్వామి,ఎమ్మెల్యే ఇంటూరి










**కందుకూరు పెన్ పవర్, జూన్ 1**

ఒంగోలులోని బృందావనం కళ్యాణ మండపంలో పేర్నమిట్ట గ్రామ ప్రజలు మరియు ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారు సివిల్ సర్వీసెస్ 2024లో 225వ ర్యాంకు సాధించిన కందుకూరు పట్టణానికి చెందిన వడ్లమూడి చెంచు నారాయణ మనవడు అన్ను కౌశిక్ నరసింహ కి ఆదివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ అభినందన సభలో రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్ తో కలిసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని ర్యాంక్ సాధించిన అన్ను కౌశిక్ నరసింహ ను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సాధారణ కుటుంబంలో జన్మించి, కష్టపడి యుపిఎస్ సి వంటి ప్రతిష్టాత్మక పరీక్షలో ర్యాంక్ సాధించడమే కాదు, సమాజానికి ఆదర్శంగా నిలిచేలా నరసింహ ప్రవర్తన అభినందనీయమన్నారు. మన ప్రాంతం నుంచి ఇలాంటి పోటీ పరీక్షల్లో యుపిఎస్సి పరీక్షల్లో ఇంత గొప్ప ర్యాంకు సాధించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. నరసింహ వంటి యువతరానికి ప్రోత్సాహమివ్వడం మన బాధ్యత. వారి విజయాలే రేపటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. కౌశిక్ ను ప్రోత్సహించి సివిల్ సర్వీస్ కు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పిడికిడి వెంకటేశ్వర్లు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అందరికి అందాలి

## టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గుడూరి ఏరిక్షన్ బాబు





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ జూన్ 1**

ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం రేషన్ షాపులద్వారా అందిస్తున్న బియ్యం, ఇతర వస్తువులు అందరికి అందాలని, ఎవరైనా డీలర్లు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ గుడూరి ఏరిక్షన్ బాబు అన్నారు. ఆదివారం ప్రభుత్వ ఆదేశాలమేరకు పట్టణంలో రేషన్ షాపుల ద్వారా బియ్యం పంపిణి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభం చేసారు. గత ప్రభుత్వం వాహనాల ద్వారా ఇంటింటికి బియ్యం పంపిణి అంటు పేదల బియ్యం స్వాహా చేసిందని, బియ్యం ఇవ్వకుండా నగదు ఇచ్చారని, ఆ పద్ధతికి కూటమి ప్రభుత్వం స్వస్తిపలికిందని అన్నారు. తెల్లరేషన్ కార్డు దారులందరు బియ్యం బండి కోసం ఎదురుచూడకుండా, ప్రతి నెల 1నుండి 15వ తేదీ వరకు డీలర్ల నుండి బియ్యం, ఇతర వస్తువులు తీసుకోవచ్చని తెలిపారు. వృద్దులకు, వికలాంగులకు ఇంటివద్దనే రేషన్ తీసుకునే పద్దతిని ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మంజునాదరెడ్డి, డీటీ రాదకృష్ణ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, నాయకులు, పాల్గొన్నారు.

# నూతన ప్రధానోపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపిన ఏపీటీఎఫ్ నాయకులు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 1**

సి యస్ పురం మండలం లోని 6 హై స్కూల్స్ లో ప్రమోషన్ పై ప్రధానోపాధ్యాయులుగా చేరిన వారినందరినీ ఏపీటీఎఫ్ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. సి ఎస్ పురం మండలం లోనీ అంబవరం హై స్కూల్ లో షేక్ షరీఫ్, డి జి పేట లో పటాన్ మహమ్మద్ రసూల్, అరివేముల లో ఒంగోలు వెంకటేశ్వర్లు, శీలం వారి పల్లి లో బోడా ప్రసాద్, నల్లమడుగుల లో యస్ చౌడేశ్వరమ్మ, పెద రాజు పాలెం లో కేశినేని వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయులుగా ఈ రోజు ఉదయం విధుల్లో చేరారు. అందరు ప్రధానోపాధ్యాయులకు ఏపీటీఎఫ్ నాయకులు షేక్ నాయబ్ రసూల్, జె ఎస్ ఆనంద్ బాబు, కె చెన్నయ్య, కె రామ సుబ్బారావు, పీ మాలకొం డయ్య, బి చిన్న నారాయణ, యన్ గంగాధర్, రంగ నాయకులు, యోగి రాములు తదితరులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# అమలేశ్వరి సేవలో కాగిత దంపతులు





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్,01**

పెడన మండలం నందిగామ పంచాయతీ దావోజి పాలెం గ్రామంలో విజయ అమలేశ్వరి జాతర ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, శిరీష దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేశాయిపేటలో రేషన్ సరుకుల పంపిణీ



**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 01**

ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర వస్తువులు పేదలకు సక్రమంగా నేరుగా అందాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు మళ్ళీ రేషన్ దుకాణాలను పునరుద్ధరించారని వేటపాలెం మండల తెలుగు యువత అధ్యక్షుడు వెంగళ భరత్ బాబు చెప్పారు.ఎమ్మెల్యే కొండయ్య ఆదేశానుసారం ఆయన దేశాయిపేట లోని రేషన్ దుకాణాన్ని ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు.వైసిపి ప్రభుత్వ హయాంలో పెచ్చరిల్లిన రేషన్ మాఫియాకు సీఎం చెల్లు చీటీ ఇచ్చారని భరత్ బాబు పేర్కొన్నారు.

# సంతమాగులూరు మండలంలో నలుగురు ప్రధానోపాధ్యాయులు బాధ్యతలు స్వీకరణ



**పెన్ పవర్, జూన్ 1, అద్దంకి**

నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలంలో నలుగురు ప్రధానోపాధ్యాయులు స్థానచలనం కలిగింది. మక్కెన వారి పాలెం కుందుర్రు, ఏల్చూరు, మినెకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు బదిలీపై వచ్చారు.మక్కెనవారిపాలెం పాఠశాలకు షేక్ ఖాసిం సైదులు ఈయన పీసీ పల్లి మండలం మురుగమ్మి పాఠశాల నుండి బదిలీపై వచ్చారు. కుందుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దారా బాలయ్య , ఈయన సంతమాగులూరు మండలం ఏల్చూరు జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఎన్నికలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దమ్ము కాశీ విశ్వనాథం ఈయన దోర్నాల మండలం మద్దల కట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఏల్చూరు పాఠశాలకు కే మాధవి ఈమె త్రిపురాంతకం మండలం మిర్రివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వచ్చారని ఎంఈఓ వేమవరపు కోటేశ్వరరావు తెలిపారు. ఈ నలుగురు ప్రధాన ఉపాధ్యాయులు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇందులో మక్కినవారిపాలెం ప్రధానోపాధ్యాయులుగా బదిలీపై వచ్చినటువంటి షేక్ ఖాసిం సైదులు అదే పాఠశాలలో చదువుకొని అదే పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేశారు. మరల చదువుకున్న పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా రావటం గర్వకారణంగా ఉన్నదని షేక్ ఖాసిం సైదులు తెలిపారు.

## ప్రతిష్టాత్మకంగా పునః ప్రారంభం రేషన్ షాప్ ల వద్దే

# సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 1**

కార్యక్రమాన్ని బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం జిల్లెల్లముడి,బాపట్ల పట్టణం 1వ వార్డు బేతని కాలనీ, కర్లపాలెం మండలం పేరలి గ్రామం, పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామంలో ?దివ్యాంగులు,65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటివద్దకు వెళ్ళి రేషన్ సరుకులను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ గారు మాట్లాడుతూ**

ఇకపై నెలలో 15 రోజులపాటు రోజు రెండు పూటల చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ అనిఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలు గత ప్రభుత్వంలో మూసేసి,ఇంటింటికి అందిస్తాం అని రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి, ఇంటింటికి ఇవ్వడం మానేసి నెలలో 1-2 రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇవ్వడంతో ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక ఇబ్బందులుపడ్డారని అన్నారు.ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేదని అన్నారు.మిగిలిన రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపింది.వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని కాకినాడ, విశాఖ పోర్టుల్లో పట్టుకుంది. వీటిని అరికట్టేందుకు, ప్రతీ పేద కుటుంబానికి రేషన్ సరుకులు అందించేందుకు ఇకపై ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు ఉదయం గం.8.ల నుండి మధ్యాహ్నం గం.12.ల వరకు అలాగే సాయంత్రం గం.4.ల నుండి రాత్రి గం.8.ల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద అందించనున్నామని అన్నారు.దీని ద్వారా రద్దీని తగ్గించడమే కాకుండా, ప్రతీ ఒక్క కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంది. అంతేకాకుండా దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించింది. ఈ సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు.రేషన్ సరుకులు పంపిణీ అత్యంత పారదర్శకం గా నిర్వహించాలి అని, రేషన్ డీలర్లకు, నిరంతర పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ గారు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## జాతీయ రహదారిపై

# రోడ్డు ప్రమాదం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 01**

నాదెండ్ల : మండలంలోని గణపవరం జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒరిస్సాకు చెందిన 24 ఏళ్ల ప్రీతం మాలిక్ అనే కార్మికుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటనలో అతని స్నేహితుడు లిట్టు తీవ్రంగా గాయపడ్డాడు.

**ప్రమాద వివరాలు**

తిమ్మాపురం గ్రామ పరిధిలోని తిరుమల స్పిన్నింగ్ మిల్లులో గత రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న ప్రీతం మాలిక్, తన సోదరుడితో కలిసి కంపెనీ వసతి గృహంలో ఉంటున్నాడు. ఆదివారం తెల్లవారుజామున ప్రీతం మాలిక్ తన స్నేహితుడు లిట్టుతో కలిసి బైక్‌పై చిలకలూరిపేట వెళ్లి తిరిగి వస్తుండగా, గణపవరం జాతీయ రహదారిపై బైక్ అదుపుతప్పి డివైడర్‌ను వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రీతం మాలిక్ అక్కడికక్కడే మృతి చెందగా, అతని స్నేహితుడు లిట్టుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే లిట్టును గుంటూరులోని ఆసుపత్రికి తరలించారు.ఘటనా స్థలాన్ని నాదెండ్ల ఎస్సై పుల్లారావు పరిశీలించి, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అవకతవకలు నిరోధించడానికే దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ

**ప్రతి నెలా 1 నుంచి 15వ తేదీ వరకు ఉదయం సాయంత్రం దుకాణాల్లో రేషన్ అందిస్తారు : ప్రత్తిపాటి.**

**దుకాణదారులే వృద్ధులు, వికలాంగుల ఇళ్లకు వెళ్లి రేషన్ ఇవ్వాలి : ప్రత్తిపాటి**









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 01:**

చిలకలూరిపేట: రేషన్ పంపిణీలో అవకతవకలకు అవకాశం లేకుండా రేషన్ దుకాణాల ద్వారానే ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ బియ్యం, పంచదార పంపిణీ చేపట్టడం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని 18వ వార్డులోని చౌకధరల దుకాణం-19లో రేషన్ పంపిణీని ప్రారంభించిన ప్రత్తిపాటి అనంతరం మీడియాతో మాట్లాడారు. నేటినుంచి కూటమి ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా ప్రారంభించిన పంపిణీ విధానం ప్రజలకు కచ్చితంగా ఉపయోగపడుతుందన్నారు. గతంలో టీడీపీప్రభుత్వం రేషన్ సరుకుల్ని దుకాణాల ద్వారానే ప్రజలకు అందించిందని, జగన్ హయాంలో ఆ పద్ధతి తీసేసి వాహనాలను ప్రవేశపెట్టారన్నారు. వృద్ధులు, వికలాంగులకు మాత్రం ఇళ్లకు వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించడం జరిగిందన్నారు. మొబైల్ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ జరిగినప్పుడు అందుబాటులో ఉన్న కార్డుదారులకు మాత్రమే రేషన్ ఇచ్చేవారని, వాహనం వచ్చే సమయానికి ఇంట్లో లేకపోతే, మరలా రేషన్ దుకాణం వద్దకే వెళ్లేవారన్నారు. గతప్రభుత్వంలో రేషన్ పంపిణీలో జరిగిన అవకతవకలు, తప్పిదాలను నివారించడానికే కూటమి ప్రభుత్వం మరలా పాత విధానాన్ని పునరుద్ధరించిందన్నారు.

సాంకేతిక సమస్యలు ఎదురైనా రేషన్ పంపిణీ ఆగదు..

ప్రభుత్వం లక్ష్యం నెరవేరేలా కార్డుదారులందరికీ నిర్ణీత సమయానికి రేషన్ అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని, దుకాణాలకు రాలేనివారికి ఇళ్లవద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని స్పష్టమైన ఆదేశాల ఇవ్వారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. సర్వర్ పనిచేయకపోయినా, సాంకేతిక సమస్యలు ఎదురైనా కార్డుదారులకు ఇబ్బంది లేకుండా రేషన్ పంపిణీ జరగాలని ప్రభుత్వం చెప్పిందన్నారు. రాష్ట్రంలో కోటి40లక్షలకు పైగా రేషన్ కార్డులుంటే, వాటిలో 90 లక్షల కార్డులకే కేంద్రం రేషన్ అందిస్తోందని, మిగిలిన కార్డులకు రాష్ట్రప్రభుత్వమే సొంత ఖర్చుతో అందిస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. రేషన్ పంపిణీకి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రజలతో మాట్లాడిన ప్రత్తిపాటి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్డుదారులకు ఇబ్బందులు లేకుండా రేషన్ పంపిణీ జరగాలని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దుకాణాలకు రాలేని వారి ఇళ్లకు వెళ్లి డీలర్లే స్వయంగా రేషన్ అందించాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో మహమ్మద్ హుస్సేన్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, అరెకట్ల కోటేశ్వరరావు, జూలాది సుబ్బారావు, కొండాలి శ్రీనివాసరావు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మానం వెంకటేశ్వర్లుకు మాతృ వియోగం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 01**

పేటలోని మాజీ జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు మాతృమూర్తి మానం మాణిక్యమ్మ (89) ఆదివారం స్వర్గస్తులయ్యారు. ఆమె అంతిమయాత్ర సోమవారం ఉఉదయం 10 గంటలకు గుంటూరు నగరంలోని ఏటుకూరు రోడ్డుకు సమీపంలోని హుడా రోడ్డులో గల కమ్మ శేషయ్య గ్రౌండ్ నందుగల మానం వెంకటేశ్వర్లు సోదరుడి నివాసం నుండి బయలుదేరుతుంది.ఈ విషయాన్ని మానం వెంకటేశ్వర్లు, మానం కోటేశ్వరరావు, మానం నారాయణస్వామి తెలియజేశారు.


# దేశాయిపేటలో రేషన్ సరుకుల పంపిణీ



**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 01**

ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర వస్తువులు పేదలకు సక్రమంగా నేరుగా అందాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు మళ్ళీ రేషన్ దుకాణాలను పునరుద్ధరించారని వేటపాలెం మండల తెలుగు యువత అధ్యక్షుడు వెంగళ భరత్ బాబు చెప్పారు.ఎమ్మెల్యే కొండయ్య ఆదేశానుసారం ఆయన దేశాయిపేట లోని రేషన్ దుకాణాన్ని ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు.వైసిపి ప్రభుత్వ హయాంలో పెచ్చరిల్లిన రేషన్ మాఫియాకు సీఎం చెల్లు చీటీ ఇచ్చారని భరత్ బాబు పేర్కొన్నారు


# రేషన్ షాపును ప్రారంభించిన - ఎమ్మెల్యే యార్ల గడ్డ

**గన్నవరం, పెన్ పవర్, జూన్, 01:**

గన్నవరంలోని చెంచులు కాలనీ నందు ఆదివారం ప్రభుత్వ చవక దుకాణం డిపోను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్బంగా జరిగిన సభలో అయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో మెరుగైన పాలనా సాగుతుందని తెలిపారు ఇంటింటికి రేషన్ పంపిణి పేరిట వైసీపీ ప్రభుత్వం డబ్బును వృధా చేసిందని అన్నారు కూటమి ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన సరుకులను రేషన్ డిపోలా ద్వారా అందించేందుకు కృషి చేస్తునట్టు ఎమ్మెల్యే తెలిపారు.



# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే కాగిత.!

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్,01**



పెడన ఈనెల 5వ తేదీన పట్టణంలోని బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళా శాల నందు జాబ్ మేళాలో నియోజక వర్గంలోని నిరుద్యోగ యువత సద్విని యోగం చేసుకోవాలని పెడన నియోజక వర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు పట్టణ టిడిపి అధ్యక్షుడుయక్కల. శ్యామలయ్య, టిడిపి నాయకులతో కలసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు జాబ్ మేళా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, ఎంఆర్ఎఫ్ లిమిటెడ్, జాస్పర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, మెడ్లస్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, క్వెయిస్ కార్ప్ లిమిటెడ్, పేటీఎం, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్, మోహన్ స్పిన్ టెక్స్ లిమిటెడ్ ఇండియావంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని తెలిపారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# రేషన్ మాఫియాను కూకటి వేళ్ళతో పెకలించేద్దాం
## జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి

**పేదల బియ్యాన్ని అమ్మినా... కొన్నా నేరమే**
**డిపో దారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా ఉండాలి**
**ప్రజలకు మంచినీరు... కూర్చోటానికి కుర్చీలు ఏర్పాటు చేయాలి**
**ఆకలిలేని ఆరోగ్యకరమైన సమాజమే కూటమి లక్ష్యం**







**పెన్ పవర్ గుంటూరు ఇంచార్జ్.**

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ కు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు శ్రీనివాసరావుతోటలోని పలు డిపోల్లో బియ్యం పంపిణీని ప్రారంభించి, స్వీట్లు పంచిపెట్టిన జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి. వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదల బియ్యాన్ని దళారుల ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తూ రేషన్ మాఫియా వేల కోట్లు దోచుకుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. రేషన్ మాఫియాను కూకటి వేళ్ళతో పెకలించేందుకే కూటమి ప్రభుత్వం రేషన్ పంపిణీలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని ఆయన అన్నారు. ఆదివారం శ్రీనివాసరావుతోటలోని పలు డిపోల్లో సరుకుల పంపిణీని అయన ప్రారంభించారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆకలి లేని ఆరోగ్యకరమైన సమాజమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఇంటింటికి రేషన్ సరఫరా పేరుతో గత ప్రభుత్వం కోట్ల రూపాయలు దోచుకున్న విషయం ప్రజలందరికి తెలిసిందేనన్నారు. యం డీ యం వాహనాలను అడ్డుపెట్టుకొని రేషన్ మాఫియా రెచ్చిపోయిందన్నారు. పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం పేదల బియ్యం అక్రమరవాణాకు అడ్డుకట్ట వేసిందన్నారు. రేషన్ బియ్యం పై ప్రజల్లో కూడా మరింత అవగాహన తీసుకురావాలని , బియ్యం అమ్మినా , కొన్నా నేరమేనన్న విషయాన్ని బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే క్రమంలో డిపో దారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలని , డిపోల దగ్గర మంచినీరు , కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. డిపోల దగ్గరే రేషన్ సరఫరాను పునః ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మెహబుబ్ బాషా , వద్దే సుబ్బారావు, స్టూడియో బాలాజీ , నందూరి స్వామి, కోలా అంజి , వెంకటరమణ, మల్లేశ్వరి , మాధవి , పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

# అఖండ ఫౌండేషన్ సారధ్యంలో అడిషనల్ ఎస్పీ టిడిపి విఠలేశ్వర్ పదవీ విరమణ మహోత్సవం..

## అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్..









**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 1:**

40 సంవత్సరాల పోలీస్ సేవకు అంకితమై ఎన్నో అవార్డులు రివార్డులు అందుకొని శాంతి భద్రత పరిరక్షణకు నిరంతరం రక్షకుడుక పనిచేసి శభాష్ అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ అనే విధంగా తన సేవలను పోలీస్ శాఖకు సేవలందించిన అడిషనల్ ఎస్పీ కి వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించిన అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్, నిబద్ధతకు నిలువెత్తు సత్కారం లభించింది. చిత్తశుద్ధి, విలువలతో సాగిన ఉద్యోగ జీవితానికి సార్థకత వచ్చింది. ప్రతి నిమిషం ప్రజా సేవ కోసం తపించిన మంచి మనిషికి.. ఆ ప్రజల గుండెల్లోనే స్థానం దక్కింది. అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు వీడ్కోలు సభ బాపట్ల సాయి గ్రాండ్ కన్వెన్షన్ హాల్ వద్ద ఆదివారం అంగరంగ వైభవంగా సాగింది. విన్నకోట సురేష్ అన్నీ తానై నడిపించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర మాట్లాడుతూ్మ విధి నిర్వహణలో నిజాయితీ నిబద్ధతకు నిలువెత్తు రూపం రిటైర్డ్ అడిషనల్ ఎస్పి టి.పి విఠలేశ్వర్, డిపార్ట్మెంట్ లో ఎవరిని అడిగినా చెప్పే అటువంటి పేరే విఠలేశ్వర్ అని ఎమ్మెల్యే అన్నారు.. ఆయన రిటైర్మెంట్ జీవితం ఆనందంగా ఆధ్యాత్మికంగా గడపాలని ఆయన అన్నారు.. అనంతరం విన్నకోట సురేష్ మాట్లాడుతూ్మ విధి నిర్వహణే దైవ స్వరూపంగా మలుచుకుని, తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. ఎంత కాలం పని చేశామన్నది కాదని, ఎలా పని చేశామనేదే ప్రధానమని చెప్పారు. పోలీసు డిపార్ట్ మెంట్ లో నిబద్ధతకు కట్టుబడి పని చేయడం ఎంతో గర్వకారణమని కొనియాడారు. తన వృత్తిలో న్యాయ పథంలో నడిచి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. సేవకు శిరోమణిగా, పట్టుదలకు ప్రతిరూపంగా నిస్వార్థంగా సేవ చేసిన ఘనత విటలేశ్వర్ దే అని చెప్పారు. పోలీసు ఖాకీలో గౌరవం నింపారని తెలిపారు. విశ్రాంత జీవితాన్ని కూడా ప్రజా సేవ కోసం వెచ్చించాలనుకోవడం గొప్ప విషయమని పేర్కొన్నారు. అనంతరం ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ్మ విఠలేశ్వర రావు కి పదవీ విరమణ అనేది వారి వృత్తికి మాత్రమే కానీ ఆయనకు కాదు అయన వృత్తికి రిటైర్మెంట్ ఇవ్వకమునుపే ప్రవృత్తిని ఎంచుకొన్నారు. అయన ప్రవృత్తి ఆధ్యాత్మికత ఇకనుండి అయన చాలా బిజీ గా ఆధ్యాత్మిక పనులలో ఉన్నత శిఖరాలు చేరాలని కోరుకుంటూ ఆయనకు ఆధ్యాత్మిక శక్తి ని ఇవ్వాలని ఆ దేవుని కోరుకుంటూ, ఆయనకు పుస్తకాలు బహూకరించారు.. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ సీఐ నారాయణ, సిఐడి డిఎస్పి లక్ష్మయ్య, పట్టణ సీఐ రాంబాబు, తదితర పోలీస్ అధికారులు, అఖండ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జివిఎల్ మోహన్ గౌడ్, ఫౌండేషన్ సభ్యులు, నరాల శెట్టి ప్రకాష్ రావు, లాయర్ వినుకోట సత్యప్రసాద్, కాకి రమేష్, కొటికలపూడి సురేష్, జనసేన నాయకులు, వారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# ఉచిత సేవలు అందిస్తున్న సుబ్బారావు అభినందనీయులు







**వేటపాలెం , పెన్ పవర్ ,జూన్ 01**

వేటపాలెం మండలంలోని పందిళ్ళపల్లిలో వృత్తిరీత్యా చిన్న గంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పనిచేస్తూ ప్రవృత్తిగా ఉచిత వైద్య సేవలు అందిస్తున్న పమిడాల సుబ్బారావు ఎలియాస్ షారుక్ అభినందనీయులని హారిజోన్ స్కూల్ కమిటీ కార్యదర్శి డాక్టర్ పొగడ దండ రవికుమార్ అన్నారు. ఆదివారం సుబ్బారావు చేస్తున్న ఉచిత వైద్య సేవల కొరకు బ్యాండేజ్ రూల్స్ ఆయింట్మెంట్లు కాటన్ రోల్స్ యాంటీ సెప్టిక్ రోషన్ డ్రెస్సింగ్ మెటీరియల్స్ ను సుబ్బారావుకు అందజేశారు ప్రతినిత్యం ఎంతోమంది సుధీర ప్రాంతాల నుండి పందిళ్ళపల్లి వచ్చి తమ గాయాలకు డ్రెస్సింగ్ చేయించుకోవడం పట్ల సుబ్బారావు చేస్తున్న సేవలకు తన వంతు సహకారం అందించాలని ఆలోచనతో ఈ మెటీరియల్ అందజేస్తున్నట్లు దాత రవికుమార్ తెలిపారు ప్రస్తుతం వైద్య రంగం పూర్తిగా వ్యాపార దృక్పథంతో ఉన్న పరిస్థితుల్లో పేదవారికి ఉచిత సేవా అందిస్తున్న సుబ్బారావు సేవా దృక్పథం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పేషెంట్లు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీసులను పూలమాలలు, దుస్సాలువాలతో ఘనంగా సత్కరించిన గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్..

**పెన్ పవర్ గుంటూరు ఇంచార్జ్**



సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో పనిచేసి ది.31.05.2025 తేదీన ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి శు భాకాంక్షలు తెలిపి, వారికి భగవంతుడు ఆయురా రోగ్యాలను, సుఖసంతోషాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొని తెలిపిన ఎస్పీ ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు మరియు సిబ్బంది వివరాలు. రంగారావు 1983 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో చేరి పలు ఉద్యోగోన్నతులు పొంది అరండల్ పేట ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందటం జరిగినది. .నాగేశ్వరరావు , 1984 సంవత్సరంలో పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా చేరి ఉద్యోగోన్నతులు పొంది చేబ్రోలు పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందటం జరిగినది. వెంకటేశ్వరరావు 1989 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో చేరి ఉద్యోగోన్నతులు పొంది గుంటూరు జిల్లా ఆర్మ్ రిజర్వ్ విభాగం నందు ఆర్ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందటం జరిగినది. కృష్ణారావు 1990 సంవత్సరంలో పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా చేరి ఉద్యోగోన్నతులు పొంది పట్టాభిపురం పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందటం జరిగినది. కృష్ణారావుగారు కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో చేరి పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగోన్నతి పొంది పట్టాభిపురం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందటం జరిగినది. షేక్. ముహమ్మద్ షరీఫ్ 1985 సంవత్సరంలో పోలీస్ శాఖలో చేరి గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తూ ఉద్యోగ విరమణ పొందటం జరిగినది. జి.నాగేశ్వరరావు గారు 1983 సంవత్సరంలో పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా చేరి పలు పోలీస్ విభాగాల్లో విధులు నిర్వహించి తాడికొండ పోలీస్ స్టేషన్ నుండి ఉద్యోగ విరమణ పొందటం జరిగినది. ఈ కార్యక్రమం లో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీలు రమణ మూర్తి (అడ్మిన్), ఏ.హనుమంతు (ఏఆర్), ఏఆర్ డిఎస్పీ ఏడుకొండల రెడ్డి, ఎస్బి సీఐ అల హరి శ్రీనివాస్, ఆర్ఐలు శివరామ కృష్ణ, గుం టూరు జిల్లా పోలీస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మైలా సాంబశివరావు, సెక్రటరీ లక్ష్మణ్, కోశాధికారి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

